కాంగ్రెస్‌ను మోసం చేసిన కేసీఆర్


గూడూరు: అభివాదం చేస్తున్న మురళీనాయక్


గూడూరు: దామరవంచలో మాట్లాడుతున్న మురళీనాయక్

● ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్

గూడూరు: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వం అధికారం చేపట్టి రాష్ట్రాన్ని దోచుకున్నాడని, అలాంటి బీఆర్‌ఎస్ పాలనకు ప్రజలు స్వస్తి పలకాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని బొద్దుగొండ, దామరవంచ, చక్కతండా, ఏపూరు, బ్రాహ్మణపల్లి, గూడూరు మండల కేంద్రంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణకు అన్యాయం జరుగుతుందని గుర్తించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. అలాంటి తెలంగాణకు అధికారం చేపట్టిన సీఎం కేసీఆర్ ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి, ఆయన కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు కల్పించుకున్నాడని ఆరోపించారు. మాటల గారడీతో ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్‌ఎస్ పాలనకు ఇకనైనా ప్రజలు స్వస్తి పలకాలన్నారు. ఒకసారి చేతి గుర్తుకు ఓటేసి గెలిపిస్తే, ప్రజా సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ తెలంగాణ అభివృద్ధికి పనిచేస్తుందన్నారు. చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న, నాయకులు ప్రదీప్‌రెడ్డి, రమేష్‌చందర్‌రెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్, శ్రీపాల్‌రెడ్డి, కొమ్మాలు, సంపత్, యాకయ్య, వీరస్వామి, శివ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 11వార్డు మాజీ వార్డు కౌన్సిలర్ భూక్య లక్ష్మి, తన అనుచరులతో కలిసి మురళీనాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోడ రవినాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ పాల్గొన్నారు.

మురళీనాయక్‌ను గెలిపించాలి

నెల్లికుదురు: మురళీనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు వేం నరేందర్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను కోరారు. మండలంలోని పార్వతమ్మగూడెం గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి ఇంటి ఆవరణంలో బుధవారం పార్టీ సమావేశం మండల అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, బైరు అశోక్ గౌడ్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను గద్దె దింపడానికి ప్రజలు సిద్ధమయ్యారు..

కేసముద్రం: రాష్ట్రంలో దోపిడీ పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ కుటుంబాన్ని, గద్దె దింపడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారని, మురళీనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా లింగారెడ్డి, మండల అధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలి

మహబూబాబాద్ రూరల్: మురళీనాయక్ విజయాన్ని కాంక్షిస్తూ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఆయన సతీమణి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్ పర్సన్ భూక్య ఉమా బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు.

బీఆర్‌ఎస్ పాలనలో 24గంటల కరెంట్

● ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్


మహబూబాబాద్ రూరల్: మొట్లతండాలో ప్రచారం చేస్తున్న శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి మానుకోట గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ మండలంలోని మొట్ల తండా, సంద్రల గూడెం, బోడగుట్ట తండా, మాధవపురం, జర్పుల తండా, తూర్పు తండా, ఇస్లావత్ తండా గ్రామాల్లో బుధవారం శంకర్‌నాయక్ ప్రచారం నిర్వహించాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాత్రి కరెంటుకు రైతులు బలయ్యారని, అలా కాకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామన్నారు. దశాబ్దాల కాలంగా పోడు భూములు సాగు చేసుకుంటున్న వారికి పోడు పట్టాలు ఇప్పించామని తెలిపాడు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎవరో చెప్పాలంటూ.. వలస పక్షుల్లాగా పార్టీలు మారే వారి మాటలు నమ్మొద్దని కోరారు. చెల్లని నోట్లకు కాంగ్రెస్ వాళ్లు టికెట్లు ఇచ్చి మోసం చేయాలని చూస్తున్నారన్నారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన విధంగా ప్రవర్తిస్తే ప్రజలే వారికి గుణపాఠం చెప్తారన్నారు. మూడోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని కోరారు. మొట్లతండా, పూరితండాలో తమ ఆవాసాలను పట్టించుకోవడం లేదని, తండా అభివృద్ధికి దూరంగా ఉన్నావని తండా ప్రజలు శంకర్‌నాయక్‌ను ప్రశ్నించారు. ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యురాలు లూనావత్ ప్రియాంక, పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, వైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, కార్యదర్శి నర్సింగ వెంకన్న, కేఎస్‌ఎన్.రెడ్డి, సుధాగాని మురళి, ఆవుల వెంకన్న, ఇస్లావత్ కవిత, సర్పంచులు జక్కు లక్ష్మీలక్ష్మయ్య, సుమన్, బొబ్బ పద్మవెంకటరెడ్డి, అజ్మీర సరితకృష్ణ, బాలాజీ, ఇస్లావత్ నరేష్, ఎంపీటీసీలు ఇస్లావత్ నరేష్, రాగిపాటి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారంలోకి రావడం ఖాయం

మహబూబాబాద్: బీఆర్‌ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డులో బుధవారం ఆమె ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానుకోట గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. మానుకోటలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. జరిగిన అభివృద్ధితో మానుకోట రూపురేఖలు మారాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్ పాల్గొన్నారు.


శంకర్‌నాయక్‌కు స్వాగతం పలుకుతున్న ప్రజలు

వీరన్న సన్నిధిలో శంకర్‌నాయక్ పూజలు

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో శంకర్‌నాయక్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయన పేరుతోపాటు కుటుంబసభ్యుల పేర్లపై గోత్ర నామార్చనలు చేశారు. ఆయన వెంట ఇస్లావత్ తండా సర్పంచ్ ఇస్లావత్ నరేష్, ఎంపీటీసీ రాజు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట


ములుగు: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి


వెంకటాపురం(ఎం): అభివాదం చేస్తున్న నాగజ్యోతి, పక్కన శ్రీనివాస్‌రెడ్డి

● ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ములుగు: మహిళల భద్రతకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని లీలాగార్డెన్‌లో బుధవారం నిర్వహించిన మహిళ ఆత్మీయ సమ్మేళనం ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించగా పోచంపల్లి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల సంక్షేమం, సాధికారత, భద్రతకు పెద్దపీట వేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, అజ్మీరా ధరంసింగ్, కోగిల మహేష్, గొర్రె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

వెంకటాపురం(ఎం): ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమపథకాలే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతిని గెలిపిస్తాయని ఆ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలో హనుమాన్ టెంపుల్ నుంచి చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. మూడు మండలాల ఇన్‌చార్జ్ సాంబారి సమ్మారావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, సర్పంచ్ మేడబోయిన అశోక్, జెడ్పీటీసీ రుద్రమదేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, నాయకులు పోరిక హర్జినాయక్, పోశాల వీరమల్లు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: పల్లెలు అభివృద్ధి చెందాలంటే సీఎం కేసీఆర్ గెలవాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. బుధవారం మండలంలోని షాపెల్లి గ్రామంలో పలువురు పార్టీలో చేరడంతో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముల్లకట్ట, ఏటూరునాగారం, తదితర గ్రామాల్లో ప్రచారాన్ని చేపట్టారు. కార్యక్రమంలో తాటి కృష్ణ, వలిబాబా, రాంబాబు, నాయకులు మధు, పద్మ, తిరుపతి పాల్గొన్నారు. 8వవార్డులో రమేష్, బాసాని శేఖర్ తదితర నాయకులు ప్రచారాన్ని చేపట్టారు.

మంగపేట: మండలంలోని బోరునర్సాపురం, మండల కేంద్రానికి చెందిన చెందిన సుమారు 200 మంది వడ్డెర కులస్తులు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు తాటి కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు.

గోవిందరావుపేట: బీఆర్‌ఎస్ అభ్యర్థి నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా చల్వాయి, బుస్సాపూర్ గ్రామాల్లో గోవిందరావుపేట మలిదశ ఉద్యమకారులు బుధవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బుస్సాపూర్ సర్పంచ్ శ్రీలత, చల్వాయి బీఆర్‌ఎస్ కమిటీ అధ్యక్షుడు పూర్ణచందర్, చందులాల్, నరేందర్, రాంబాబు, రమేష్, రేండ్ల సంతోష్, ధర్మయ్య, శ్యామ్, సంజీవ, ఓదేలు, రాణి, రవి, సంపత్ రెడ్డి, సుమలత ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

రైలు నుంచి జారిపడి మహిళ మృతి

గార్ల: రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మతిస్థిమితం కోల్పోయిన ఓ మహిళ మృతిచెందిన సంఘటన బుధవారం గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. డోర్నకల్ రైల్వే ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ రాష్ట్రం ఆకివీడు మండలం భీమవరానికి చెందిన మాసపు మాణిక్యం(70) గత ఏడాది నుంచి మతిస్థిమితం కోల్పోయి తిరుగుతుంది. గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో దిగువ లైన్‌లో గుర్తుతెలియని రైలు నుంచి జారిపడి మృతిచెందినట్లు రైల్వే ఎస్సై తెలిపారు. మృతదేహం ముక్కలు ముక్కలు అవడంతో ఖమ్మం అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్న శ్రీనివాస్ బృందం వచ్చి మృతదేహాన్ని గోనె సంచిలో మూటకట్టి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

మద్యం స్వాధీనం

దంతాలపల్లి: మండలంలోని రేపోని గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న గడ్డం ఉమేష్ ఇంట్లో రూ.10వేల విలువ గల మద్యం స్వాధీనం చేసుకొని ఉమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపాడు.

కేసు నమోదు

గార్ల: మండలంలోని కొత్తతండాకు చెందిన బి.నీల నుంచి 6 లీటర్ల కాపుసారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న బుధవారం తెలిపాడు.

బాలికలపై వివక్ష తగదు

కురవి: బాలికల పట్ల వివక్ష తగదని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. బుధవారం మండలంలోని నేరడ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బేటీ బచావో బేటీ పడావో అనే కార్యక్రమంపై అవగాహన సదస్సు పాఠశాల ఎస్‌ఓ సరస్వతీ అధ్యక్షతన జరిగింది. సిబ్బంది సంధ్యారాణి, రాకేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

డోర్నకల్: మండలంలోని చాప్లాతండా, డోర్నకల్, అమ్మపాలెం తదితర గ్రామాల్లో పలు పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రాంచంద్రునాయక్ బుధవారం ఫకీరాతండా, చాప్లాతండా, డోర్నకల్, రాజుతండా, అమ్మపాలెం, బంజర గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మోడల్ స్కూల్‌లో మాక్ పోలింగ్

నర్సింహులపేట: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ బాధ్యత, పోలింగ్ విధానం, పోలింగ్ అధికారుల విధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకయ్య, యాకూబ్, లక్ష్మీ ప్రసన్న, రవి, ఫణి, నర్సయ్య పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

కురవి: ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరేందుకు ఈనెల 30వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ అల్వాల కార్తీక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు 98852 14380ను సంప్రదించాలని సూచించారు.

రాజేష్‌కు జాతీయ పురస్కారం



మహబూబాబాద్ రూరల్: ప్రముఖ భక్తి గేయాల గాయకుడు, సామాజిక సేవకుడు, మానుకోట వాసి ఆరిపాక రాజేష్ మహానంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నాడు. వివిధ రంగాలలో తమ ప్రతిభను కనబరిచిన కళాకారులకు పురస్కారాలను ప్రదానం చేసే కార్యక్రమాన్ని విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ త్యాగరాజ గానసభ ప్రాంగణంలో నిర్వహించారు.

డోర్నకల్‌వాసికి యంగెస్ట్ సీఈఓ పురస్కారం



డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడకు చెందిన యువకుడు సంపంగి సురేష్ ఈనెల 18న బ్యాంకాక్‌లో ఇంటర్నేషనల్ అఛీవర్స్ కాన్ఫరెన్స్ అండ్ అవార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో వరల్డ్ యంగెస్ట్ సీఈఓ పురస్కారం అందుకున్నాడు. సంపంగి రమేష్, సంపంగి సురేష్ తెలంగాణాతోపాటు సింగపూర్, దుబాయి, థాయిలాండ్ దేశాలలో సంపంగి గ్రూప్స్ సంస్థ పేరుతో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.

నిజాయితీతో ఓటేద్దాం..

నెల్లికుదురు: ఎన్నికల వేల డబ్బు, మద్యం ఇతర ప్రలోభాలకు దూరంగా ఉందామని, నీతి నిజాయితీతో నిర్భయంగా ఓటేద్దామని ఎంపీడీఓ శేషాద్రి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఆదేశాలతో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఎంపీడీఓ కార్యాలయం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డబ్బులు, మద్యం ఇతర ప్రలోభాలకు ఇబ్బంది పడితే 1950 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతీ ఒక్కరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు.



నెల్లికుదురు: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ఓటు హక్కు వినియోగించుకోవాలి

డోర్నకల్: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ కోరారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు బుధవారం ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు.

బాలలను పనుల్లో పెట్టుకుంటే శిక్షార్హులు

గార్ల: బాలలను దుకాణాల్లో పనుల్లో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై బానోత్ వెంకన్న హెచ్చరించారు. బుధవారం గార్లలోని బీఎస్‌ఎస్ పాఠశాలలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో బాలల హక్కులు సమస్యలపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలలు ఏమైనా సమస్యలు ఉంటే 100, 1098 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్‌చేస్తే అధికారులు వెంటనే వారి సమస్యలు పరిష్కరిస్తారని సూచించారు. కార్యక్రమంలో చైల్డ్ క్లబ్ సంస్థ ప్రతినిధి కరుణ, డాక్టర్ అశోక్, కోఆర్డినేటర్లు సమర, నిర్మల, శిరీష పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి


ఎస్ఎస్ తాడ్వాయి: సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ నాయకులు


గోగుపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

● ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క

ఎస్ఎస్ తాడ్వాయి: ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. బుధవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బొల్లు దేవేందర్, నియోజకవర్గ కన్వీనర్ చిటమట రఘు, నియోజక కన్వీనర్ చిటమట రఘు, మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ముదిరాజ్ కుల సంఘానికి స్థలం కేటాయించి భవనం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ముదిరాజ్‌లు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీతక్కకు అందజేశారు. మత్స్యశాఖ సంఘం కార్యదర్శి రఘుతో పాటు మరో 50 మంది కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నిరుద్యోగులను నిండాముంచిన కేసీఆర్

ఏటూరునాగారం: నిరుద్యోగులను సీఎం కేసీఆర్ నిండా ముంచాడని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క అన్నారు. బుధవారం దొడ్ల-కొత్తూరు, షాపెల్లి, కొత్తూరు, గోగుపెల్లి ,శివాపూర్, పెద్ద వెంకటాపురం, రాయబంధం, కొమరం భీమ్ నగర్, పక్కా పురం రాంనగర్, లంబాడితండా, రామన్న గూడెం గ్రామాల్లో సీతక్క జోరుగా ప్రచారం నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడంతో కండువా కప్పి పార్టీలోకి సీతక్క ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మంగపేట: మండలంలోని కమలాపురానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు గూడబోయిన సురేష్ మరో 20 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, అభ్యర్థి సీతక్క సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా నాయకులు తాలూకా సంపత్, భగవాన్‌రెడ్డి, నూతకల రాజేష్ ఉన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

కేసముద్రం: ప్రతీ ఒక్కరు ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ శాంతరాజ్ అన్నారు. డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న, అజీజ్‌బేగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటేసి గెలిపించండి

గార్ల: ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగిన చీమల వెంకటేశ్వర్లు సింహం గుర్తుకు ఓటేసి గెలిపించాలని బుధవారం గార్లలో రోడ్‌షో ద్వారా ప్రచారం నిర్వహించాడు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా రాము



మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఆకుల రామును నియమించామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి బుధవారం తెలిపాడు.

అభివృద్ధే విజయానికి పునాది


డోర్నకల్: ప్రచారంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్


నర్సింహులపేట: రూప్లాతండాలో ప్రచారం చేస్తున్న ఎంపీ కవిత

● ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్

డోర్నకల్: డోర్నకల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధే తన విజయానికి పునాది అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ తెలిపారు. మండలంలోని చిలుకొయ్యలపాడు, మన్నెగూడెం, అందనాలపాడు, మోదుగ్గడ్డతండా, రావిగూడెం, ముల్కలపల్లి, బొడ్రాయితండా, మల్లాయికుంటతండా, పెరుమాళ్లసంకీస, చిలుకోడు, బూరుగుపాడు, తొడేళ్లగూడెం తదితర గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. ఈసందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసే అభ్యర్థి దొరకక స్థానికేతరుడిని పోటీకి నిలిపిందన్నారు. తాను స్థానికుడినని, నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని పేర్కొన్నాడు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నున్నా రమణ, ఎంపీపీ దరంసోత్ బాలునాయక్, జెడ్పీటీసీ సభ్యురాలు పాడిశెట్టి కమలారామనాథం, పీఏసీఎస్ చైర్మన్ కొండపల్లి సీతారామిరెడ్డి, సర్పంచులు శ్రీదేవి, రాంప్రసాద్, వరలక్ష్మి, అంజయ్య, గమ్మి రాజు, ప్రమీల, శ్రీను, ఎంపీటీసీ సభ్యులు విజయపాల్‌రెడ్డి, నాగమణి, నీల పాల్గొన్నారు.

రెడ్యానాయక్‌ను గెలిపించాలి

నర్సింహులపేట: రెడ్యానాయక్‌ను గెలిపించాలని ఎంపీ మాలోతు కవిత అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని బీమ్లాతండా, రూప్లాతండా, నర్సింహులపేట శివారు పిచ్చిరాంతండా, లోక్యాతండా, బంగారుతండా, మూడావత్ తండాల్లో పర్యటించి బీఆర్‌ఎస్ అభ్యర్థి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు మైదం దేవేందర్, జిల్లా నాయకులు దామోదర్‌రెడ్డి, బిక్షంరెడ్డి, దేవేందర్, రమేష్, జగదీశ్వర్, వెంకన్న పాల్గొన్నారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల సీనియర్ నాయకుడు కాలసాని దామోదర్‌రెడ్డి, సర్పంచ్ వేముల రజిత ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు.

దంతాలపల్లి: రెడ్యానాయక్ గెలుపు కోసం తూర్పు తండా, రెక్యాతండా, వాల్యతండా, సింగితండా, కొత్తతండాలో జెడ్పీటీసీ శారద, ఎంపీపీ అరుణ, మండల అధ్యక్షుడు వేణు, మల్లారెడ్డి, మంజుల, నిత్య ప్రచారం చేశారు.

మైనారిటీల అభ్యున్నతే ధ్యేయం

చిన్నగూడూరు: మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని డోర్నకల్ నియోజకవర్గ మైనారిటీ ఇన్‌చార్జ్ షేక్ సాలేహా అన్నారు. రెడ్యానాయక్ గెలుపు కోరుతూ మండల కేంద్రంలో బుధవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు తాజోద్దీన్, కోఆప్షన్ సభ్యురాలు ఖైరున్ హుస్సేన్ పాల్గొన్నారు.

వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలి

మహబూబాబాద్: కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని, పద్ధతి మార్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పాత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు వారి మేనిఫెస్టోను వివరించి ఓట్లు అభ్యర్థించాలే తప్పా ఇతర పార్టీలపై ఆరోపణల చేయడం సబబు కాదన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఫరీద్, నాయకులు మార్నేని వెంకన్న, జనార్దన్, రాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామ్మోహన్ రెడ్డి